జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 4 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 6

# జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 3 ,ప్రజా జ్యోతి:** జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు .జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించగా ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని,

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోనైనా పాల్వంచ బస్టాండ్ బాగుపడేనా?

**గతంలో బస్టాండ్ అభివృద్ధి కోసం మంజూరైన నిధులు ఉన్నట్లా లేనట్లా?**
**ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించరుబి**
**బస్టాండ్ అభివృద్ధిపై కన్నెత్తి చూడని ఆర్టీసీ అధికారులు**
**బస్టాండ్ పై ఎమ్మెల్యే కూనంనేని దృష్టి సారించాలంటున్న ప్రజలు**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 2 ,ప్రజా జ్యోతి:**

గత 50 సంవత్సరాల క్రితం ప్రయాణికుల కోసం నిర్మించిన పాల్వంచ బస్టాండు శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు పాల్వంచ బస్టాండ్ అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో బస్టాండ్ కి వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, భద్రాచలం పుణ్యక్షేత్రం సమీపంలో ఉన్నందున నిత్యం ప్రతిరోజు పాల్వంచ బస్టాండుకు వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు వేల సంఖ్యలో బస్టాండ్కు వస్తుంటారు, కానీ పాల్వంచ బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు బస్టాండ్ వాతావరణాన్ని చూసి నిరాశకు గురవుతున్నారు, అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన పాల్వంచ బస్టాండు శిథిలావస్థకు చేరడంతో ఇటీవల బస్టాండ్ పై కప్పు నుండి పెచ్చులు పడి ప్రయాణికులు ఆసుపత్రి పాలైన సంఘటనలు కూడా లేకపోలేదు, అయినప్పటికీ ఆర్టీసీ అధికారులు మాత్రం పాల్వంచ బస్టాండ్ కు వచ్చే ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించకపోవడం శోచనీయం, గత 20 సంవత్సరాల నుండి శాసనసభ్యులుగా పరిపాలన కొనసాగించిన వారు పాల్వంచ బస్టాండ్ అభివృద్ధిపై నిధులు మంజూరయ్యాయని, ,బస్టాండ్ రూపురేఖలు ఇక మారతాయని చెప్పటమే కానీ అభివృద్ధి చేయటంలో శూన్యమని పాల్వంచ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు, ఇటీవల బస్టాండ్ అభివృద్ధి కోసం మున్సిపల్ కార్యాలయంలో 40 లక్షలకు పైగా మంజూరై ఉన్నాయని, ఆ నిధులతో బస్టాండ్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు ఆదేశించినప్పటికీ నేటి వరకు పాల్వంచ బస్టాండ్ అభివృద్ధిపై ఆర్టీసీ అధికారులు కానీ ,మున్సిపల్ అధికారులు కానీ బస్టాండ్ వైపు కన్నెత్తి చూడకపోవడం విచారకరం, మంజూరైన నిధులు ఉన్నాయా ?లేవా? అనేది కూడా అర్థం కాని పరిస్థితి, మున్సిపల్ అధికారులు, ఆర్టీసీ అధికారుల సమన్వయంలోపంతోనే పాల్వంచ బస్టాండ్ ను పట్టించుకోవడంలేద నే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి, అదేవిధంగా పాల్వంచ బస్టాండ్ లో ప్రయాణికుల కోసం స్వచ్ఛంద సంస్థల వారు తాగునీరు సౌకర్యం, ఇతర




సౌకర్యాలను ఏర్పాటు చేసినప్పటికీ అవి కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి, ఇకపోతే ప్రస్తుతం పాల్వంచ బస్టాండ్ లో బస్సుల టైమింగ్స్ తెలిపేందుకు కంట్రోలర్ లేకపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది, ఇక మరుగుదొడ్ల మాటకొస్తే వాటి వైపు ప్రయాణికులు వెళ్లాలంటేనే ముక్కు మూసుకొని పోవాల్సిందే, లేకపోతే బయట ఖాళీ స్థలంలోనే పురుషులు విసర్జన చేయడం కనిపిస్తుంది, ఇక మహిళలు మాత్రం తప్పని సరి పరిస్థితుల్లో మరుగుదొడ్ల వద్ద ఉన్న సిబ్బందికి డబ్బులు చెల్లించి ముక్కు మూసుకుంటూ బయటికి రావాల్సిన పరిస్థితి నెలకొంది, అక్కడ ఉన్న సిబ్బంది కూడా మద్యం సేవించి ప్రయాణికులతో దురుసుగా మాట్లాడుతూ అధికంగా డబ్బులు చెల్లించాలంటూ ప్రయాణికులతో ఘర్షణలకు..

మిగతా 2 లో..

# ఆ నాలుగు మద్యం దుకాణాల సంగతేంటి?

-6 రోజులుగా 4 మద్యం దుకాణాలు బంద్
-భాగస్వాముల మధ్య ఆర్థిక లావాదేవీలే కారణమా!
-ఎక్సైజ్ శాఖ అధికారులకు కనిపించడం లేదా?
-చర్యలు తీసుకునేనా
-మద్యం ప్రియులకు తప్పని ఇబ్బందులు!
-బెల్ట్ షాపులకు వెళ్తే జేబులకు పడుతున్న చిల్లు
-అధికారులు జర స్పందించరూ !

4 లో




# గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ సమగ్ర చర్యలు

**- పథకాల అమలుతో జీవనోపాధి మెరుగుదల**
**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3, ప్రజా జ్యోతి:** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా చేరవేసి వారి జీవనోపాధిని మెరుగుపరచేందుకు ఐటీడీఏలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గ్రూప్-1 శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లు జిల్లాకు రెండు రోజుల పర్యటనకు రావడంతో వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న పథకాలపై వివరాలు అందించారు. గిరిజన అభివృద్ధి సంస్థ ఒక మినీ కలెక్టరేట్‌లా పనిచేస్తూ గిరిజనుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, జీపీఎస్ పాఠశాలలు, గురుకులాలలో కలిపి సుమారు 35 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. వారికి నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. కొండరెడ్డి గిరిజన గ్రామాల్లో విద్యా ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలలు, డీఈడీ, బీఈడీ కళాశాలలు నిర్వహిస్తున్నామని, గురుకులాల్లో చదివిన ..

మిగతా 2 లో..

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోనైనా

# పాల్వంచ బస్టాండ్ బాగుపడేనా?

దిగుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి, ఇదిలా ఉండగా పాల్వంచ బస్టాండ్ లో పగలు , రాత్రి వేళల్లో బిక్షాటకులు అక్కడే పడుకుని ఉండటమే కాక భిక్షాటకులు మలవిసర్జన చేస్తుండటంతో బస్టాండ్ కి వచ్చే ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది, ఇక దూర ప్రయాణికులు రిజర్వేషన్ చేయించుకుందామన్న సమయానికి రిజర్వేషన్ లో ఉండే సిబ్బంది కూడా కనబడకపోవడంతో బయట ఏర్పాటు చేసిన ప్రైవేటు రిజర్వేషన్ల కౌంటర్లను ఆశ్రయించి టికెట్లను రిజర్వేషన్ చేయించుకోవడం కనిపిస్తుంది, అదేవిధంగా బస్టాండ్ లో వీధి కుక్కలతో కూడా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇక బస్టాండ్ షాపుల సముదాయ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో టెండర్లకు వ్యాపారస్తులు సుమ కథ చూపకపోవడంతో బస్టాండ్లో షాపులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి, అధికంగా అద్దెలు ఉండటంతో బస్టాండ్ లో షాపులో పెట్టేందుకు వ్యాపారాలు ముందుకు రావడం లేదు, ఈ కారణంగా పాల్వంచ బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు అత్యవసర పరిస్థితుల్లో ఏమైనా తీసుకుందామన్నా కూడా షాపులు ఏమీ లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు, ఇది ఇలా ఉండగా ఇటీవలపాల్వంచ బస్టాండ్లో 'కంచె' ఏర్పాటు చేయడంతో ప్రయాణికుల నరకయాతన పడుతున్నారు, బస్టాండ్ ఆవరణలో అసంబద్ధంగా ఏర్పాటు చేసిన కంచె ఇప్పుడు స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు శాపంగా మారింది. విశాలమైన ఖాళీ స్థలం ఉన్నప్పటికీ, కావాలనే బస్సులు తిరిగే సీసీ రోడ్డును ఆనుకొని ఇనుప స్తంభాలు పాతి కంచె



వేయడంపై పట్టణ ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కంచె కారణంగా బస్టాండ్ లోపల ఒక బస్సు వస్తే, మరో బస్సు వెళ్లడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. బస్సుల మలుపుల వద్ద కంచె అడ్డుగా ఉండటంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు, ప్రయాణికులను దించడానికి వచ్చే ఆటోలు, బైకులు నిలపడానికి కూడా కనీస స్థలం లేకుండా పోయింది. ఏదైనా అత్యవసర సమయంలో వాహనాలు పక్కకు తప్పుకోవాలన్నా ఈ కంచె అడ్డుగోడలా మారింది.

**ఎవరి ప్రయోజనం కోసం ఈ కంచె?**

సాధారణంగా బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం మార్పులు చేస్తారు. కానీ, ఇక్కడ అందుకు విరుద్ధంగా ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా ఎందుకు కంచె వేశారో అర్థం కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీని వెనుక ఎవరి స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాల్వంచ బస్టాండ్ లో ఇన్ని సమస్యలు ఉన్నాయని కొత్తగూడెం రీజినల్ మేనేజర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు.

ఈ నేపథ్యంలో, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే స్వయంగా బస్టాండ్ ఆవరణను పరిశీలించి, ఈ కంచెను తొలగించడంతోపాటు పాల్వంచ బస్టాండు అభివృద్ధి కోసం నిధులు కేటాయించి మున్సిపల్ అధికారులను, ఆర్టీసీ అధికారులను ఒక దగ్గరకు చేర్చి పైన తెలిపిన సమస్యలపై దృష్టి సారించి పాల్వంచ బస్టాండ్ రూపు రేఖలను మార్చి ప్రయాణికుల అవస్థలను తీర్చాలని పట్టణ ప్రజలు పలువురు కోరుతున్నారు,

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని నాగారం కాలనీ ఆర్టీవో చెక్‌పోస్ట్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల ప్రకారం, ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో గుర్రం దుర్గరావు అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు పాల్వంచ



మండలం వెంగళరావు కాలనీకి చెందినవారిగా గుర్తించారు. ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ శీలం రాంబాబు, ఎల్లందు మండలం బొజ్జాయిగూడెంకు చెందిన వ్యక్తిగా సమాచారం. సంబంధిత లారీ నంబర్ ూ02యుబి1836 గా అధికారులు తెలిపారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ సమగ్ర చర్యలు

విద్యార్థులు ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు సాధిస్తున్నారని తెలిపారు. క్రీడా పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. జీపీఎస్, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల పునాది బలపడేందుకు 'ఉద్దీపక వర్క్‌బుక్' ప్రవేశపెట్టడం వల్ల ఫలితాలు మెరుగుపడ్డాయని, ఈ ఏడాది పదో తరగతిలో 95 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్‌కు దోహదం చేసేలా కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గిరిజన గ్రామాల్లో వైద్య సేవలను బలోపేతం చేస్తూ పీహెచ్‌సీలలో వైద్యులను అందుబాటులో ఉంచుతున్నామని, మారుమూల ప్రాంతాల్లో కూడా వైద్యం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోడు సాగు చేసే గిరిజన రైతులకు హక్కు పట్టాలు అందజేసినట్లు చెప్పారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా గ్రామాల్లో రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, విద్యార్థులకు అనుకూలంగా తరగతి గదులు, డైనింగ్ హాల్స్, డార్మిటరీలు నిర్మిస్తున్నామని వివరించారు. నిరుద్యోగ గిరిజన యువతకు వైటీసీ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ట్రైకార్ ద్వారా రవాణా వాహనాలు, ఎంఎస్ఎంఈ పథకాల ద్వారా



మహిళలకు సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీలు అందిస్తున్నామని తెలిపారు. గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఆహార పదార్థాలకు మార్కెట్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ కోసం ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేసి పాతకాలపు వస్తువులు, ఆభరణాలు ప్రదర్శిస్తున్నామని, ఇది పర్యాటకులను ఆకర్షిస్తున్నదని తెలిపారు. ఈ మ్యూజియంకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని, రాష్ట్ర స్థాయిలో అవార్డు కూడా లభించిందన్నారు. గిరిజన మహిళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు 'భద్రగిరి మార్ట్' ప్రారంభించామని తెలిపారు. ఇక్కడ స్వచ్ఛమైన ఆర్గానిక్ ఉత్పత్తులు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. అనంతరం గ్రూప్-1 శిక్షణార్థులు భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. అలాగే తాతగుడి సెంటర్‌లోని గ్రంథాలయాన్ని సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మార్గదర్శకత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించి నట్లయింది, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కన్నవారికి కవచం... పేరంటల్ సపోర్ట్ చట్టం

### - అమలుతో నూతన భరోసా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3, ప్రజా జ్యోతి:**
వృద్ధాప్యంలో నిర్లక్ష్యానికి గురవుతున్న తల్లిదండ్రులకు రక్షణ కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకొచ్చిన పేరంటల్ సపోర్ట్ చట్టం కొత్త ఆశలు నింపుతోంది. కుటుంబ వ్యవస్థలో పెరుగుతున్న మార్పుల నేపథ్యంలో, తల్లిదండ్రులను భారంగా భావించే పరిస్థితులను



అరికట్టేందుకు ఈ చట్టం కీలకంగా మారనుంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో తల్లిదండ్రులు తమ పిల్లల నిర్లక్ష్యంపై వయోవృద్ధుల ట్రిబ్యునళ్లను ఆశ్రయిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరంటల్ సపోర్ట్ యాక్ట్–2026 (టీఈఏఎంపీఎస్) చట్టం వారికి అండగా నిలవనుంది. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులందరికీ ఇది వర్తించనుండడం విశేషం.

**ఫిర్యాదు ప్రక్రియ సులభం///**

తల్లిదండ్రులు తమ పిల్లల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టరేట్‌లో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. 45 రోజులలో సమస్య పరిష్కారం అయ్యేలా గడువు విధించడం ఈ చట్టంలోని ముఖ్యాంశం. కలెక్టర్ తీర్పుతో అసంతృప్తి ఉంటే, రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలోని ప్రత్యేక కమిషన్‌ను ఆశ్రయించే అవకాశం కల్పించారు.

**జీతం నుంచి కోత... తల్లిదండ్రులకు నేరుగా///**

చట్టాన్ని ఉల్లంఘించే వారికి కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలు రూపొందించారు. తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల జీతం నుంచి 15 శాతం లేదా రూ. 10 వేల వరకు కోత విధించి, ఆ మొత్తాన్ని నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధానం అమల్లోకి రానుంది. దీంతో వృద్ధుల ఆర్థిక భద్రతకు ఊరట లభించనుంది.

**పెన్షన్ సమస్యలకూ పరిష్కారం?///**

పేద వృద్ధులకు ప్రభుత్వ పెన్షన్లు ఆధారంగా ఉన్నప్పటికీ, ఉద్యోగం చేసే సంతానం ఉన్నవారికి పెన్షన్ రాక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ కొత్త చట్టం ద్వారా అలాంటి వృద్ధులకు కూడా కనీస భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ముందడుగు వేసింది.

**అమలుపైనే విజయభవిష్యత్తు///**

అయితే చట్టం ఉన్నంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావని, పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉందని విశ్రాంత ఉద్యోగుల సంఘాలు సూచిస్తున్నాయి. గతంలో ఇలాంటి ఆదేశాలు అమలుకాకపోయిన ఉదాహరణలు ఉన్నందున, ఈసారి కఠినంగా పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు.

**వృద్ధుల ఆత్మగౌరవానికి అండ//**

సంతానం చేత నిర్లక్ష్యానికి గురవుతున్న వృద్ధులకు ఈ చట్టం ఆత్మగౌరవాన్ని కాపాడే సాధనంగా మారనుంది. ముఖ్యంగా పెన్షనర్లను ఆర్థికంగా వేధించే ఘటనలకు చెక్ పెట్టే అవకాశం ఉందని సామాజిక వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి, పేరంటల్ సపోర్ట్ చట్టం సమాజంలో కుటుంబ విలువలను పునరుద్ధరించడంతో పాటు, వృద్ధుల సంక్షేమానికి కొత్త దిశను చూపుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పేదల ఆరోగ్య భద్రతకు సీఎం సహాయనిధి అండ - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

## - గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో 34 మందికి రూ.10.56 లక్షల చెక్కుల పంపిణీ



**దమ్మపేట, ఏప్రిల్ 3,(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.10,56,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తోందని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స ఆగిపోకుండా సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ నిధులను వైద్య చికిత్సతో పాటు కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఎవరైనా తనను సంప్రదించాలని, అవసరమైన సహాయం వెంటనే అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అత్యవసర శస్త్రచికిత్సలు కూడా రూ.30 లక్షల వరకు ఉచితంగా చేయించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వాసం రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాకా రమేష్, ఎర్రా వసంతరావు, వాసం శ్రీనివాసరావు, పగడాల రాంబాబు, సర్పంచులు మోకాళ్ళ గురుమూర్తి, పగడాల రమాదేవి, గుజ్జుల శ్రీనివాసరావు, కూరం అర్జున్ రావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పరిరక్షణ పథకాల ద్వారా పేద ప్రజలకు నూతన ఆశ కలుగుతోందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రజలలో విశ్వాసాన్ని పెంచుతున్నాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అక్రమ ఇసుక రవాణాపై దమ్మపేట పోలీసుల కఠిన చర్యలు

## -గంగులగూడెం వద్ద ఇసుక లారీ సీజ్ తహసీల్దార్‌కు అప్పగింత



**దమ్మపేట, ఏప్రిల్ 3,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం గంగులగూడెం గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో దమ్మపేట పోలీసులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. ఆంధ్ర ప్రాంతంలోని కుకునూరు నుండి తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా తరలించిన ఇసుక లారీ అక్కడ ఇసుకను దింపి వెళ్లే ప్రయత్నంలో ఉండగా, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని లారీతో పాటు పోసిన ఇసుకను సీజ్ చేశారు. తదుపరి చర్యల కోసం సీజ్ చేసిన లారీ, ఇసుకను దమ్మపేట తహసీల్దార్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా దమ్మపేట ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి మండల ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ, తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఎటువంటి అక్రమ ఇసుక తవ్వకాలు ,రవాణా చేయరాదని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందని, ప్రజలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ నాయకుడు అబ్దుల్ జిన్నా కుటుంబానికి పరామర్శ

## - జానీబీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మెచ్చా నాగేశ్వరరావు, ఏనుగుల రాకేష్ రెడ్డి



**దమ్మపేట, ఏప్రిల్ 3,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అబ్దుల్ జిన్నా మాతృమూర్తి జానీబీ ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎకనామిస్ట్ ఏనుగుల రాకేష్ రెడ్డి జిన్నా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. జానీబీ మృతి పట్ల వారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో పార్టీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, వార్డ్ సభ్యులు దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, కాసిని శ్రీను, బుడే, మద్దెల పుల్లారావు, కౌలురి నాగయ్య, సున్నం శ్రీను, వెలుగోటి మహేష్, సాయి, దండాబత్తుల కాంతారావు, పోలయ్య, కోళ్ళు శేఖర్, బెక్కం వెంకటేశ్వరరావు, మాలపల్లి సుబ్బారావు, వెంకన్న, భూక్యా రాజు తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు జానీబీ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# రక్తదానం చేసి రెండు ప్రాణాలను కాపాడిన ఉపాధ్యాయుడు



**టేకులపల్లి, ఏప్రిల్ 03, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మూడు రమణ శుక్రవారం కొత్తగూడెం ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేశారు. గర్భవతి ప్రసవం కోసం శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా రక్తం చాలా తక్కువగా ఉండటంతో వైద్యులు"ఏ "నెగిటివ్ రక్తం కావాలని మండలనీకి చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయుడు మూడు రమణ విషయం తెలుసుకొని అక్కడికి చేరుకుని రక్తదానం చేశారు. ఆయన త్వరగా స్పందించి రక్తదానం చేయడం వల్ల ఇద్దరు ప్రాణాలు కాపాడారని పలువురు ఆయన్ను అభినందించారు.

# వనవాసి పరిషత్ కి బియ్యం వితరణ



**చర్ల, ఏప్రిల్ 03:( ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలో శుక్రవారం మామిడిగూడెం వాస్తవ్యులు తోకల దీక్షిత్ – పార్వతి దంపతుల కుమార్తె దర్శిని జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజనం, పండ్లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రదానోపాధ్యాయురాలు అరుణకుమారి మాట్లాడుతూ నిరుపేద ఆదివాసీ విద్యార్థుల చదువుల కొరకు వసతిగృహం ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. మారుమూల అటవీప్రాంత గ్రామాలకు చెందిన విద్యార్థులను ఇక్కడకు తీసుకువచ్చి నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని విన్నానని పేరుకు అనుగుణంగా విద్యార్థులు చదువులలో రాణించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా మనస్సును చదులపై పెట్టడం ద్వారా భవిష్యత్ కు బంగారుబాటలు వేసుకోవాలని సూచించారు. విద్యతో అనేక మంది జీవితాలు మారాయని ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మంచిగా చదివి సంస్థతో పాటు తల్లిదండ్రులు, మన ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. గిరిజన విద్యార్థుల కొరకు దేశ వ్యాపితంగా వనవాసీ 442 విద్యార్థి నిలయాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థ దాతల సహకారంతో నడుస్తుంటాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దేందుకు తమవంతు సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, తోకల దీక్షిత్, పార్వతి, దర్శిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓసి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించండి

**ఇల్లందు, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:** జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు పరిధిలోని విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామపంచాయతీ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అఖిల్ అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ముందస్తు సమాచారం లేకుండా సింగరేణి అధికారులు ఆయా పంచాయతీలో ఉంటున్న ప్రభావిత ప్రాంత ప్రజలను ఖాళీ చేయాలని భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి అధికారులు నిర్వాసితులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించి విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ పంచాయతీలో జేకే ఓసి నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ సర్పంచులు చాందావత్ రమేష్ బాబు, ధనసరి స్రవంతి, అఖిలపక్ష పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, మంచాల వెంకటేశ్వర్లు, ఎట్టి హరికృష్ణ, తాండ్ర నాగరాజు, చిన్నారి, వడ్ల శ్రీను, ధనసరి రాజు, తేజవత్ లాలు, ఖాసీం, మొగిలి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# టిప్పర్ డ్రైవర్ క్లీనర్లు నూతన కమిటీ ఎన్నిక

## - 17 మందితో బ్రాంచి కమిటీ ఎన్నిక




**టేకులపల్లి,ఏప్రిల్03,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల టిప్పర్ డ్రైవర్ క్లీనర్ల నూతన కమిటీని టియుసిఐ ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్ ఆధ్వర్యంలోశుక్రవారం టియుసిఐ బ్రాంచి కమిటీ 17 మందితో ఎన్నుకున్నారు. టి యు సి ఐ మండల అధ్యక్షులుగా కుంజ వీరభద్రం, కార్యదర్శిగా గుగులోత్ మదర్, ఉపాధ్యక్షులు రాజా, శేఖర్, సహాయ కార్యదర్శిగా చోటు, కోశాధికారిగా వెంకన్నతో పాటు పడడం మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకం నుంచి యూనియన్ బాధ్యతలలో పాలుపంచుకోవడానికి, కార్మికులకు అన్యాయం జరిగే చోటు నిలబడి కార్మికులు న్యాయం జరిగేలా యూనియన్ తరపు పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన టి యు సి ఐ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రంథాలయం సభ్యత్వం నమోదు చేసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి,ఏప్రిల్ 03,ప్రజాజ్యోతి:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని (99 రోజుల కార్యచరణ ప్రణాళిక)గ్రంథాలయ పండుగ, గ్రంథాలయ సభ్యత్వం నమోదు గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రంథాలయ సభ్యత్వమును నమోదు చేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రంథాలయ అభివృద్ధికి పెద్దపీఠం వేస్తుందని టేకులపల్లి మండలంలో ఉన్న యువత కాంపిటేటివ్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని పుస్తక ప్రియులు కూడా గ్రంథాలయం ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

### - పోరాట స్ఫూర్తి కొనసాగించాలని పిలుపు

**– సిఐటియు ఆధ్వర్యంలో నివాళులు**



**దమ్మపేట, ఏప్రిల్ 3,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా దమ్మపేటలోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు అమరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురహరి రఘు మాట్లాడుతూ నాటి నైజాం పాలనలో సామాన్య ప్రజలపై జరిగిన అణచివేతలు, వెట్టి చాకిరి విధానాలను గుర్తు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, స్వేచ్ఛ కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. ఆంధ్ర మహాసభ చైతన్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సంఘటితమై జమీందారుల దౌర్జన్యాలను ఎదుర్కొన్నారని తెలిపారు. విసునూర్ ప్రాంతంలో జరిగిన నిరసనలో దొడ్డి కొమరయ్య భూస్వాముల గుండాల కాల్పులకు బలై తొలి అమరుడిగా నిలిచారని చెప్పారు. ఇప్పటికీ భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని, పాలకుల మాటలకే పరిమితం కాకుండా ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య చూపిన మార్గంలోనే నడుస్తూ ప్రజా హక్కుల కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కోడూరు కృష్ణ, రామకృష్ణ, ఆదినారాయణ, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కలెక్టర్‌కు ఘన వీడ్కోలు

**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం టెన్నిస్ క్రీడా మైదానంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మకు పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. క్రీడా వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం క్రీడాకారులు, తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా సౌరబ్ శర్మ మాట్లాడుతూ భగవాన్ వెంకటేశ్వర స్వామి కృపతో టెన్నిస్ కుటుంబంతో అనుబంధం ఏర్పడిందని, అధికార బాధ్యతల ఒత్తిడిని తగ్గించుకోవడంలో క్రీడలు ఎంతో సహాయపడినట్లు తెలిపారు. కోచ్ డానియల్ రాంబాబు మార్గదర్శకత్వంలో టెన్నిస్ శిక్షణ పొందిన అనుభవం తనకు మరపురానిదిగా నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు వై వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారు డాక్టర్ యుగంధర్ రెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడాధికారి పరంధామ రెడ్డి, సెక్రటరీ భాస్కర్, చీఫ్ కోచ్ అన్నం వెంకటేశ్వర్లు, సీనియర్ క్రీడాకారుల సమక్షంలో సౌరబ్ శర్మకు మెమెంటో అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో టెన్నిస్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణ కలెక్టర్‌కు హృదయపూర్వక వీడ్కోలు పలికారు.



# ఆ నాలుగు మద్యం దుకాణాల సంగతేంటి?

**-6 రోజులుగా 4 మద్యం దుకాణాలు బంద్**
**-భాగస్వాముల మధ్య ఆర్థిక లావాదేవీలే కారణమా!**
**-ఎక్సైజ్ శాఖ అధికారులకు కనిపించడం లేదా?**
**-చర్యలు తీసుకునేనా**
**-మద్యం ప్రియులకు తప్పని ఇబ్బందులు!**
**-బెల్ట్ షాపులకు వెళ్తే జేబులకు పడుతున్న చిల్లు**
**-అధికారులు జర స్పందించరూ !**




**ఇల్లందు, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**
ఇల్లెందులో ఆరు రోజులుగా నాలుగు మద్యం దుకాణాలు మూతపడటం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. అధికారికంగా ఎలాంటి ప్రకటన లేకుండా దుకాణాలు మూసివేయడం వెనుక అసలు కారణాలు ఏమిటన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భాగస్వాముల మధ్య ఆర్థిక లావాదేవీలే ఈ మూతపడటానికి కారణమా..? లేక మరేదైనా గుట్టు దాగి ఉందా..? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇల్లెందు ప్రాంతంలోని నాలుగు మద్యం దుకాణాలు గత ఆరు రోజులుగా తలుపులు మూసి ఉన్నాయి. సాధారణంగా లైసెన్స్ ఉన్న మద్యం దుకాణాలు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇలా మూతపడటం అరుదుగా జరుగుతుంది. దీంతో ప్రజల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా భాగస్వాముల మధ్య ఆర్థిక లావాదేవీలు సరిగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఇకపోతే, ఈ ఘటనపై ఎక్సైజ్ శాఖ అధికారుల స్పందన కనిపించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఇన్ని రోజులు దుకాణాలు మూసివేసినా సంబంధిత అధికారులు ఎలాంటి తనిఖీలు చేపట్టకపోవడం, చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మద్యం ప్రియులకు ఇబ్బందులు:**
దుకాణాలు మూసివేయడంతో మద్యం వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బలవంతంగా బెల్ట్ షాపుల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే అక్కడ అధిక ధరలకు మద్యం విక్రయించడం వల్ల వారి జేబులకు గట్టి దెబ్బ పడుతోంది. నియంత్రణ లేని ఈ అక్రమ విక్రయాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బెల్ట్ షాపుల దందా పెరుగుదల!:**
అధికారిక దుకాణాలు మూతపడటంతో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు జోరుగా వ్యాపారం కొనసాగిస్తున్నాయి. ఒక్కో బాటిల్‌పై అధికంగా వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ప్రభుత్వానికి ఆదాయ నష్టంతో పాటు అక్రమాలకు కూడా ప్రోత్సాహం కలిగిస్తున్న పరిస్థితి.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు అనేక సందేహాలు?:**
ఇంత పెద్ద వ్యవహారం జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మౌనం పాటించడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యమా..? లేక ఎవరైనా ప్రభావవంతుల ఒత్తిడా..? అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.

**చర్యలు తీసుకునేనా..?**
ప్రజలు మాత్రం వెంటనే అధికారులు స్పందించి దుకాణాలను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**వైన్స్ దుకాణాలపై చర్యలు తీసుకుంటాం: రాంప్రసాద్, సీఐ, ఎక్సైజ్ శాఖ, ఇల్లందు**
వైన్స్ షాపులను ముసివేసినందున వాటి యజమానులపై చర్యలు తీసుకుంటాం. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాం. వైన్స్ షాపుల యజమానులపై కేసు నమోదు చేయడం జరిగింది. నోటీసులను కూడా జారీ చేస్తాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా షాపులను తెరవాల్సిందే.

# కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చండి మహాప్రభో..

**-9వ రోజుకు చేరిన కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ రిలే దీక్షలు**

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):**
కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన కోర్కెలను ఐటీసీ యాజమాన్యం తీర్చాలని...డిమాండ్లు సాధించేంతవరకు మా పోరాటం ఆగదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎండీ యాకూబ్పేషాలు డిమాండ్ చేశారు. శుక్రవారం రిలేనిరాహారదీక్షలు 9వ రోజుకు చేరుకోవడంతో దీక్షల్లో తేజావత్ నరేష్, కట్టా విశ్వేశ్వరరావు, నర్సింహారావు, ఆంబోతు సురేష్, కుందూరు వెంకటేశ్వరరెడ్డి, కాటం పాపిరెడ్డిలు పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పంద కాలం గడువు పూర్తయి నాలుగు రోజులు కావస్తున్నా ఆ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, 14వ వేతన ఒప్పందాన్ని జేఏసీతో కలిసి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికుల సమస్యలపై ఐటీసీ యాజమాన్యం చొరవ చూపించాలని, చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు



రామిశెట్టి లక్ష్మి, చుక్కపల్లి బాలాజీ, దాసరి ప్రశాంత్ నాయుడు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి వైభవంగా పంచామృతాభిషేకం

**- ఏప్రిల్ 6న సీల్డ్ టెండర్, బహిరంగ వేలం**

**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**
శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో పెద్దమ్మతల్లికి పంచామృతాలతో ఘనంగా అభిషేక కార్యక్రమం నిర్వహించబడింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం భక్తుల మధ్య భక్తి పారవశ్యాన్ని నింపింది. ముందుగా మేళతాళాల నడుమ అర్చకులు, భక్తులు అమ్మవారి జన్మస్థలంలో పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి హారతులు అందజేశారు. అనంతరం ఆలయంలోని మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం నిర్వహించి పంచహారతులు, నివేదన, నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు చెవుగాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి, సందుపట్ల రమ్య, భూక్యా గిరిప్రసాద్, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఇక ఏప్రిల్ 6, 2026న ఆలయంలో సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థానం ప్రకటించింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియలో దేవస్థానానికి చెందిన రెండు ఏసీ ఫంక్షన్ హాల్స్, కొత్త కాంప్లెక్స్‌లోని షాపులు 1, 2, పూలు మరియు పూలదండల విక్రయ హక్కులు, ఫోటోగ్రఫీ హక్కులు లీజుకు ఇవ్వనున్నారు. అదనంగా దేవస్థానం తరపున సేకరించిన 4500 చీరలను కూడా వేలం



ద్వారా విక్రయించనున్నారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు దేవస్థాన కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అవకాశాలను వినియోగించుకోవాలని దేవస్థాన అధికారులు సూచించారు.

# పాల్వంచలో కాంగ్రెస్ నిరసన: కేటిఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహనం

**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులపై నిరసన కార్యక్రమం ఉధృతంగా జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద కేటిఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విశేష ప్రజాదరణ పొందిన నాయకుడైన పొంగులేటి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగ్గ చర్య అని అన్నారు. ప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నాయకుడిపై దుష్ప్రచారం చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని విమర్శించారు. రెవెన్యూ శాఖలో అమలు చేస్తున్న సంస్కరణలు, భూసంబంధిత సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు. ఈ ప్రజాహిత కార్యక్రమాలే కొందరిలో అసహనానికి దారితీ స్తూ తప్పుడు ఆరోపణలకు కారణమవ ుతున్నాయని అభిప్రాయపడ్డారు.



అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే ప్రతిపక్షాలు ఇలాంటి దుష్ప్రచారాలకు దిగుతున్నాయని ఆరోపించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, డాక్టర్ బీఎస్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

# 55వ డివిజన్ వార్డు సభ విజయవంతం

**- అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి**
**- కమ్యూనిటీ హాల్ నిర్మాణం, కోతులు, కుక్కల నియంత్రణపై తీర్మానం**

**కొత్తగూడెం, ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం నగరంలోని 55వ డివిజన్‌లో గురువారం నిర్వహించిన వార్డు సభ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సభలో తీర్మానించారు. డివిజన్‌లో కమ్యూనిటీ హాల్‌ను తక్షణమే నిర్మించాలని, అలాగే కోతులు, వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరగా వాటిపై గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగర్ హరిహరన్ మాట్లాడుతూ డివిజన్ ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆసరా పెన్షన్లు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించగా అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని కార్పొరేటర్ చదివి వినిపించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వార్డు సభలో మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ మల్లేష్, వార్డ్ ఆఫీసర్ నరేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల



నాయకులు, వార్డు పెద్దలు, ఆర్‌పీలు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వార్డు అభివృద్ధికి ప్రజల సూచనలు ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొంటూ, వచ్చిన వినతులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మీ సేవ సేవలకు తాత్కాలిక అంతరాయం

**- సర్వర్ నిర్వహణతో రెండు రోజులపాటు సేవలు నిలిపివేత**
**సేవా ఛార్జీల పెంపు అమల్లోకి**

**కొత్తగూడెం, ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ వ్యాప్తంగా మీ సేవ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనుంది. సర్వర్ నిర్వహణ పనుల నేపథ్యంలో ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుంచి ఏప్రిల్ 5వ తేదీ ఉదయం 8:00 గంటల వరకు సేవలు నిలిపివేయనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రతా వ్యవస్థల అప్‌గ్రేడ్, సాంకేతిక లోపాల నివారణ లక్ష్యంగా ఈ నిర్వహణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమయంలో వివిధ శాఖలకు చెందిన అన్ని ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ ఆధారిత సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసర అవసరాలకు సంబంధించిన సేవలను ముందుగానే వినియోగించుకోవాలని వారు సూచించారు. నిర్వహణ పనులు పూర్తయిన అనంతరం సేవలు మామూలు స్థితికి చేరుకుంటాయని భవిష్యత్తులో మరింత వేగవంతమైన, అంతరాయం లేని సేవలను అందించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు.

**ఛార్జీల పెంపు అమలు**

మీ సేవ కేంద్రాల ద్వారా అందించే సేవలకు సంబంధించిన ఛార్జీలను ప్రభుత్వం సవరించింది. ఇప్పటివరకు రూ.35గా ఉన్న కనీస సేవా రుసుమును రూ.62కు పెంచినట్లు తెలుస్తుంది. 'ఏ' కేటగిరీ సేవలకు రూ.62, 'బీ' కేటగిరీ సేవలకు రూ.80గా కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. అదనంగా విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఈ–పాస్ సేవలు, బయోమెట్రిక్ ధృవీకరణ సేవలు, డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన సేవలపైనా సవరించిన ఛార్జీలు వర్తిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ మార్పులను ప్రజలు గమనించి సేవలను వినియోగించుకోవాలని ముఖ్యంగా నిర్వహణ సమయంలో అనవసర ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సేవలు పొందాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని 'మీ సేవ' కేంద్రాలు ఈ వ్యవధిలో పనిచేయకపోవచ్చని సేవల పునఃప్రారంభం తర్వాత సాధారణ విధంగా అందుబాటులోకి వస్తాయని నిర్వాహకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# ద్వారకామాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శుక్రవారం వివిధ విభాగాల్లో పారిశుద్య విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి ద్వారకామాయి చారిటబుల్ ట్రస్ట్? విజయవాడ గుణదలకు చెందిన వి సురేష్ స్వామి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. గత నెలలో జరిగిన శ్రీరామనవమికి వచ్చే భక్తుల అన్నదాన నిమిత్తం ఆలయానికి సుమారు 20 లక్షల విలువ గల కూరగాయలను కిరాణా వస్తువులను అందజేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా భద్రాద్రి ఆలయానికి శ్రీరామనవమి కి అన్నదానానికి వచ్చే భక్తులకు కూరగాయలను కిరాణా సరుకులను అందజేస ్తున్నారు. విజయవాడలోని అమ్మవారి ఆలయంలో పనిచేస్తున్న 350 మంది మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేసినట్లు వీరు తెలిపారు.



# మావోయిస్టుల డంప్ స్వాధీనం

**చర్ల, ఏప్రిల్ 03:(ప్రజా జ్యోతి ):** చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు పెద్ద విజయాన్ని సాధించాయి. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా పనిచేస్తున్న సీఆర్పీఎఫ్ 85వ బెటాలియన్, రెండు నక్సలైట ల డంప్ లను స్వాధీనం చేసుకుంది. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దాజోజెర్ లెంద్రా దట్టమైన అడవులలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. అక్కడ గాలింపు చర్యల సందర్భంగా సంయుక్త బృందం నక్సలైట్లు దాచిపెట్టిన సామాగ్రిని కనుగొంది. స్వాధీనం చేసుకున్న డంప్‌లో .303 రైఫిళ్లు, స్టెన్ గన్లు, బీజీఎల్ రౌండ్లు, డిటోనేటర్లు, జెలటిన్, వైర్‌తో సహా భారీ పరిమాణంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు లభించాయి. భద్రతా దళాల ప్రకారం నక్సలైట్లు ఒక పెద్ద దాడి చేసే ఉద్దేశ్యంతో ఈ సామగ్రిని దాచిపెట్టగా, దానిని సకాలంలో బలగాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో నక్సలైట్లకు వ్యతిరేకంగా కొనసాగుతున్న పోరాటంలో ఈ చర్యను ఒక పెద్ద విజయంగా పరిగణిస్తున్నారు అని ఇది వారి కార్యకలాపాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది అని అధికారులు అభిప్రాయపడుతున్నారు.




# ఫిల్టర్ బెడ్ చుట్టూ శుభ్రత పనులు చేపట్టాలి :సీపీఐ నాయకుల డిమాండ్

**చుంచుపల్లి, ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతి ) :** రామవరం ప్రాంత ప్రజలకు మంచినీళ్లు అందించడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, 17వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రబెల్లి శంకర్ ఆరోపించారు. శుక్రవారం సింగరేణి ఫిల్టర్ బెడ్‌ను సందర్శించిన వారు మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంతమైన రామవరం పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఫిల్టర్ బెడ్ ద్వారా వచ్చే నీటిని త్రీ ఇంక్లైన్‌కు మళ్లించకుండా రామవరం ప్రాంత ప్రజలకే అందించాలని డిమాండ్ చేశారు. రామవరం ప్రాంతంలో సుమారు 30 వేల జనాభా ఉన్నప్పటికీ మంచినీటి సరఫరా సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఒకే ఫిల్టర్ బెడ్ ద్వారా త్రీ ఇంక్లైన్, రామవరం ప్రాంతాలకు నీళ్లు అందించడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందన్నారు. ఇందిరమ్మ కాలనీ నాగయ్యగడ్డ, నేతాజీ బస్తి, టాకీస్ ఏరియా, నెహ్రూ బస్తి, బర్మా క్యాంప్ ప్రాంతాల్లో పాత పైపులైన్లలో ఇసుక, చెత్త పేరుకుపోయి నీటి సరఫరా నిలిచిపోతుందని చెప్పారు. వెంటనే టీ జాయింట్ల వద్ద తవ్వకాలు చేపట్టి పైపులైన్లలోని మలినా



# టేకులపల్లిలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు..

**టేకులపల్లి,ఏప్రిల్03,ప్రజాజ్యోతి:** క్రైస్తవులు గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో ఆర్సీఎం చర్చిలో ఉదయం నుంచే ప్రార్థన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. యేసుక్రీస్తు శిలువ వేయబడిన రోజు గుర్తుగా విశ్వాసులు ఉపవాసం పాటిస్తూ ప్రధాన వీధుల్లో శిలువ మార్గాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా ఆర్సీఎం చర్చి ఫాదర్ అర్లయ్య మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే క్రైస్తవుల జీవితంలో అత్యంత పవిత్రమైన రోజు అని తెలిపారు. యేసుక్రీస్తు మనుషుల పాపాల విమోచన కోసం తన ప్రాణాన్ని అర్పించుకున్న త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన సూచించారు. ప్రేమ, కరుణ,త్యాగం అనే విలువలను జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమాజంలో శాంతి, సహన భావం పెంపొందించు కోవాలని, ద్వేషాలకు తావులేకుండా జీవించాలనే సందేశాన్ని గుడ్ ఫ్రైడే ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు ఉండేటి బసవయ్య,అంతోటి నాగేశ్వరరావు, ఉండేటి , కొప్పుల ఫ్రాన్సిస్,ఉండేటి ధర్మరాజు,బల్లెం సురేష్, చింతమల్ల రాములు, కర్లపూడి నాగయ్య,సామ్యేల్, బాబురావు,తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో పునః ప్రారంభమైన నిత్యకల్యాణాలు

**- స్వర్ణభద్రకవచాలతో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య**

**- భద్రాద్రిలో భక్తజన సంద్రం...బారులు తీరిన భక్తులు**

**భద్రాచలం టౌన్ , ఏప్రిల్ 3 , ప్రజాజ్యోతి,** భద్రాచలంలోని రామాలయం శుక్రవారం భక్తులతో కిక్కిరిసింది. వరుస సెలవుదినాలు రావడంతో ఒక్కసారిగా రామాలయం వీధులన్నీ భక్తులతో నిండిపోయాయి. గురువారం సాయంత్రం నుంచే



రామాలయం పరిసరాల్లో ఉన్న లాడ్జీలన్నీ నిండిపోవడంతో దేవస్థానం సత్రాలు, కాటేజీలు సైతం నిండిపోయాయి. భక్తులు శుక్రవారం తెల్లవారుజాము నుంచే పవిత్ర గోదావరి నదిలో స్నానాలు చేసి స్వామి వారి దర్శనాల కోసం బారులు తీరారు. ఉచిత దర్శనంతో పాటు, రూ. 300 అంతరాలయ అర్చన, రూ. 100 శీఘ్ర దర్శన టికెట్ క్యూలైన్లు మొత్తం మధ్యాహ్నం ఒంటి గంట వరకు భక్తులతో నిండిపోయాయి. ఎండాకాలం కావడంతో భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో అధికారులు భక్తులకు తాగునీరు, మజ్జిగ సౌకర్యం కల్పించారు. సిబ్బంది సైతం అప్రమత్తంగా ఉండి క్యూలైన్లలో ఉన్న భక్తులకు రెండు గంటల్లోపు దర్శనమయ్యేలా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా శనివారం కార్పొరేట్, సాఫ్ట్?వేర్ సంస్థలకు సెలవుదినం కావడంతో భక్తుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శుక్రవారం నుంచి నిత్యకల్యాణాలు పునః ప్రారంభమయ్యాయి. నిత్యకల్యాణ ప్రక్రియలో భాగంగా స్వామి వారికి విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, జీలకర బెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంను వైదిక బృందం నిర్వహించారు. కల్యాణం అనంతరం పాల్గొన్న జంటలకు స్వామి వారి అంతరాలయ దర్శనం, అన్నదానం కల్పించారు. ఇదిలా ఉండగా శుక్రవారం కావడంతో శ్రీ సీతారామచంద్రస్వామి వారు స్వర్ణభద్రకవచాలతో భక్తులకు దర్శనమిచ్చారు.

## 10 కేజీల ఐఈడీలు నిర్వీర్యం


**చర్ల, ఏప్రిల్ 03: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ లో గాలింపు చర్యల సందర్భంగా మావోయిస్టులు గతంలో అమర్చిన ప్రెషర్ కుక్కర్ ఐఈడీలను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశారు. జగదల్పూర్, బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్రాజ్ పి.,



భానుప్రతాప్పూర్ బీఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ దీపక్ తివారీ, కాంకేర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నిఖిల్ కుమార్ రాఖేచా, పఖంజూర్ బీఎస్ఎఫ్ 83వ బెటాలియన్ కమాండర్ అరుణ్ సింగ్ గంగ్వార్ల మార్గదర్శకత్వంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తూ గతంలో నక్సలైట్లు అమర్చిన ఐఈడీలను నిరంతరం స్వాధీనం చేసుకుంటోంది. ఈ క్రమంలో శుక్రవారం కాంకేర్-నారాయణ్పూర్ సరిహద్దు ప్రాంతంలోని పార్తాపూర్ జిల్లాలో గల మురుసుల్నాపా గ్రామంలోని అటవీ-కొండ ప్రాంతం నుండి, జిల్లా పోలీసులు బీఎస్ఎఫ్ సంయుక్త బృందం సుమారు 5 కేజీల బరువున్న రెండు ప్రెషర్ కుక్కర్ ఐఈడీలను స్వాధీనం చేసుకుంది. బీఎస్ఎఫ్ బీడీఎస్ బృందం ఆ ఐఈడీలను అక్కడికక్కడే నిర్వీర్యం చేసింది. ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు అని అధికారులు అన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

**చర్ల, ఏప్రిల్ 03: (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో శుక్రవారం రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన కల్లూరు ఆదెమ్మ వయసు 86 సంవత్సరాలు మృతి చెందడం జరిగింది. వృత్తి రీత్యా నిరుపేదలు కావడంతో దహన



సంస్కారాలు చేయలేని కడు నిరుపేద కుటుంబం. దహన సంస్కారాల నిమిత్తం దాతలను ఆశ్రయించగా ఆదెమ్మ అనాథ కాదు ఆమెకు మేమందరం అండగా ఉన్నామంటూ మండలంలోని దాతలు అందరూ దహన సంస్కారాల నిమిత్తం 28 వేల రూపాయలను అందజేయడం జరిగింది. దాతల వద్ద నుండి సేకరించిన నగదును గ్రామ సర్పంచ్ జమ్ముల మురళి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేసిన దాతలు అందరికీ గ్రామస్తులు కుల పెద్దలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలి ప్రకాష్, దొడ్డి. సూరిబాబు, తుట్టి. రాజు,గూబ. సురేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గిరిజనుల జీవనోపాధికి ఐటీడీఏలోని అన్ని విభాగాలు కృషి చేస్తున్నాయి

**గ్రూప్ వన్ శిక్షణ డిప్యూటీ కలెక్టర్లతో సమీక్షలో భద్రాచలం ఐటీడీఏ పీవో రాల్**

**ఐటీడీఏ, గ్రంథాలయం, ఏరియా వైద్యశాలను సందర్శించిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్లు**

**భద్రాచలం టౌన్ ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి**

ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు అందించి వారికి జీవనోపాధి పెంపొందించడానికి ఐటీడీఏ లోని అన్ని విభాగాలు కృషి చేస్తున్నాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో గ్రూప్ వన్ శిక్షణ డిప్యూటీ కలెక్టర్లు రెండు రోజుల పర్యటన నిమిత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసినందున వారితో ప్రత్యేకంగా సమావేశమై ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. జిల్లాలో మినీ కలెక్టరేట్ లాంటిది భద్రాచలం ఐటీడీఏ అని, ఈ సంస్థలో పని చేసే కార్యాలయాలు గిరిజనులు, గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం కొరకు అలాగే గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కొరకు నిర్విరామంగా పనిచేస్తున్నాయని అన్నారు. ఐటీడీఏ ద్వారా 35 వేల మంది విద్యనభ్యసిస్తున్నారని, వివిధ క్రీడల్లో జాతీయస్థాయిలో 15 మంది పాల్గొని పతకాలు సాధించారన్నారు. ఉద్దీపకం వర్క్??బుక్ ప్రవేశపెట్టడం ద్వారా ప్రాథమిక స్థాయి విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో 95 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, కెరియర్గైడెన్సు ప్రోగ్రాం ద్వారా వివిధ శాఖల అధికారులతో అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులలో చాలా వరకు మార్పు రావడం జరిగిందన్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న 1970 కంటే ముందు ఉన్న గిరిజన రైతులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందని, ఇంజనీరింగ్ విభాగం ద్వారా మారుమూల ప్రాంతం గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యంతో పాటు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. అనంతరం గ్రూప్ వన్ శిక్షణ సభ్యుల బృందం భద్రాచలంలోని ఏరియా ఆస్పత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి రోగులకు అందుచున్న వైద్య సేవల గురించి ఆస్పత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు మరియు పుట్టిన



బిడ్డ పట్ల తీసుకుంటున్న జాగ్రత్తల గురించి పూర్తిస్థాయిలో బృందానికి వివరించారు. గ్రంథాలయాన్ని సందర్శించి వివిధ కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతీ యువకులకు నీట్, జేఈఈ, గ్రూప్ వన్, గ్రూప్ ఫోర్ పరీక్షలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలో సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, ఏవో రాంబాబు, డిఎంజిసిసి సమ్మయ్య, ఏటీడీవో చంద్రమోహన్, జేడీఎం హరికృష్ణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, పీ వీటి జి అధికారి గన్యా నాయక్, ఏ సీఎంఓ రమేష్, డి ఈ హరీష్ వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే వేడుకలు.. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ర్యాలీలు, ప్రార్థనలు

**- మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం**

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 3,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నేడు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోక రక్షకుడైన యేసు క్రీస్తు మానవాళి పాప విముక్తి కోసం సిలువపై ప్రాణత్యాగం చేసిన రోజును స్మరించుకుంటూ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు. ఈ రోజు క్రీస్తు అనుభవించిన శ్రమలను స్మరించుకుంటూ ఉపవాసాలు, ప్రార్థనలు చేస్తారు. ప్రేమ, కరుణ, క్షమ అనే విలువలను ఆయన బోధించిన సందర్భంగా ఈ దినానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. మండల వ్యాప్తంగా చర్చిల్లో ఉదయం నుంచే ప్రార్థనలు కొనసాగాయి. క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి, శాంతి, సౌహార్ద సందేశాలను ప్రజలకు తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు యేసు క్రీస్తు త్యాగం, ఆయన బోధించిన సద్గుణాల ప్రాముఖ్యతను వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో



చర్చిలు భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## వివాహ వేడుకలో పాల్గొన్న మెచ్చా నాగేశ్వరరావు

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 3,ప్రజా జ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండలం కొండాయిగూడెం గ్రామంలో సోడియం వీరస్వామి, వెంకటమ్మ దంపతుల కుమారుడు బాలాంజనేయులు వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ కార్యక్రమం గ్రామంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వేడుకలో ఆనందకర వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, లక్ష్మణ్ రావు, చంటి, వెంకటేష్,



రాఘవులు, సతీష్, గోపినాద్ పాల్గొన్నారు.

## యాదవ కౌన్సిలర్లకు ఘన సన్మానం

**ఇల్లందు, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా విజయం సాధించిన యాదవ కులానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు రేఖ స్వరూప రవిశంకర్, మెరుగు కార్తీక్ యాదవ్ లను శుక్రవారం యాదవ సంఘ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు భయ్యా వరప్రసాద్ యాదవ్, గుగ్గిళ్ళ యాదగిరి, పెరుగు కోటేశ్వరరావు, నిమ్మల రాములు, జక్కుల సర్వేశ్వరరావు, పట్టా కృష్ణ, ఉడత ఐలయ్య, ఉప్పల శ్రీనివాస్, బంటు ఐలయ్య, వంగపండ్ల నాగరాజు, ఒంగూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

